ONE PERSON CAN MAKE DIFFERENCE

B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్


తెలుగు దినపత్రిక

ఆదివారం, జూలై 13, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఇంధనం ఆగడంతోనే ప్రమాదం

ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై తేల్చిన నివేదిక

రెండు ఇంజిన్ల ఇంధన

స్విచ్‌లు కటాఫ్ తొమ్మిది

సెకన్లలో ప్రమాదం పైలట్లదే బాధ్యత అంటున్న నివేదిక

ఖండించిన పైలట్ల సంఘం



న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర వి మాన ప్రమాద ఘటనపై అత్యంత కీలక విష యం వెలుగులోకి వచ్చింది. జూన్ 12వ తేదీన ఎయిరిండియా విమానం ఎఐ171 రన్‌వే మీది నుంచి పైకి వెళ్లిన సెకండ్ల వ్యవధిలోనే కాక్‌పిట్‌లోని రెండు ఇంజిన్లకు ఉన్నట్లుండి ఇంధన సరఫరా నిలిచిపోయింది. దీనితోనే విమానం ఎగిరి న కొద్ది క్షణాలలోనే సమీపంలోని బిల్డింగ్‌పై కు ప్పకూలింది. విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఎఎఐబి) దుర్ఘటన తరువాత నెలరోజులకు శనివారం వెలువరించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం వెల్లడించారు. ముందు ప్రకటించినట్లుగానే నివేదికను ప్రజల ముందుకు తీసుకువచ్చారు. విమానం వేగం ఎత్తు అందుకోవల్సిన దశలో ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవ డం దుర్ఘటనకు దారితీసిందని


(మిగతా 2వ పేజీలో)





## సృజనాత్మకతతోనే ఉన్నత శిఖరాలకు..

న్యాయవాద వృత్తిలో నైపుణ్యం, సృజనకే ప్రాధాన్యం

స్నేహితులు, కుటుంబం, పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం, ఊహ..

జీవితంలో వీటికి ఎప్పుడూ ప్రాధాన్యం ఇవ్వాలి

నల్సార్ స్నాతకోత్సవంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, జస్టిస్ శ్రీనరసింహ, జస్టిస్ సుజోయ్‌పాల్

హైదరాబాద్: న్యాయవాద వృత్తిలో నైపుణ్యంతోపాటు సృజనాత్మకత అవసరమని, అవి పాటించినవారే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. వర్ణ వివక్ష, సామాజిక వివక్షపై పోరాడిన న్యాయవాదుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని యువ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. న్యాయవాద వృత్తిలో అడ్డంకులుంటాయని, వాటిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. న్యాయవ్యవస్థలో విశ్వాసం, నిబద్ధత, ప్రజా సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ షామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ బీఆర్ గవాయ్, గౌరవ అతిథిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, నల్సార్ చాన్స్‌లర్, రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజేఐ పలుసూచనలు, సలహాలు ఇచ్చారు.

**విదేశీ విద్యపై మోజు వద్దు..**

'నల్సార్ అంటే విద్యా నైపుణ్యం మాత్రమే కాదు.. చట్ట విలువల పట్ల


(మిగతా 2వ పేజీలో)




## నీళ్లు ఇయ్యకపోతే మేమే 'కటక'వేస్తాం

సిద్దిపేట టౌన్: తమ ప్రభుత్వం హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అద్భుతమైన కాళేశ్వరం ప్రా జెక్టు కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మాజీ మం త్రి, సిద్దిపేట ఎంఎల్ఎ తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో 167 లబ్ధిదారులకు 38లక్షల 54వేల సిఎం సహాయ నిధి చెక్కులను ఆయన శనివారం పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. –వర్షాలు పడతలేవు.. పత్తి చేనులు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. 'రైతులు ఏం చేశారు.. కాళేశ్వరం ఏం చేసిం ది..– కెసిఆర్‌పై, తనపై కోపం ఉంటే కేసులు వెయ్' అంటూ రేవంత్ సర్కార్‌కు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సిద్దిపేటకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. మహారాష్ట్రలో వర్షాలు పడుతుంటే ఇవాళ గోదావరి నదిలో ఎనిమిది లక్షల క్యూసెక్కుల నీళ్లు పోతున్నా కూడా రేవంత్ రెడ్డి మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోటర్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయక సాగర్ నిండిపోతుందని, అలానే అన్ని రిజర్వాయర్లు నింపుకోవచ్చాన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని,– మేడిగడ్డ బ్రిడ్జి పైన లారీలు, మోటార్లు నడుస్తున్నాయని, ఒకవేళ మేడిగడ్డ మొత్తానికే కూలితే మోటార్లు, లారీలు ఎందుకు నడుస్తున్నాయని



(మిగతా 2వ పేజీలో)




హైదరాబాద్‌లో కల్లు కాంపౌండ్లపై

## ఆకస్మిక దాడులు

## ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ నూతన డైరెక్టర్‌గా సందీప్‌శుక్లా



## 'కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?





## శ్రీశైలం, సాగర్ జలాశయాలకు కొనసాగుతున్న వరద ఉధృతి

హైదరాబాద్: శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఇన్ ఫ్లో 1,37,635 క్యూసెక్కులుండగా ఔట్ ఫ్లో 1,48,535 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 882.70 అడుగులుగా ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. మూడు గేట్ల ద్వారా నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో ఇన్ ఫ్లో 1,48,535 క్యూసెక్కులుండగా ఔట్ ఫ్లో 1100 క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటి మట్టం 547.60 అడుగులుగా ఉంది. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి. కొనసాగుతుంది

## బిసి రిజర్వేషన్లను సవాల్ చేస్తూ ఎవరైనా కోర్టుకు వెళ్తే ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తా

అండగా నిలిచి రిజర్వేషన్లు కాపాడుకోవాలి

బిసి రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత బిజెపి నేతలదే

కేంద్రంలోని తెలంగాణ మంత్రులు మోడీ మెడలు వంచాలి

పంచాయతీరాజ్‌లో రిజర్వేషన్లు 50% దాటొద్దని చట్టం చేసిందే కెసిఆర్

తనను కలిసిన బిసి నేతలతో సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: బీజేపీ పాలిత రా ష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థ ల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినె న్స్ తీసుకువచ్చినందుకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వివిధ కార్పొరేషన్ల చైర్మ న్లు, పార్టీ బీసీ నేతలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహే ష్ కుమా ర్ గౌడ్,మంత్రులు కొండా సురేఖ, జూ పల్లి కృష్ణా రావు, ఈరపత్రి అనిల్, మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కులగణన చాలా పకడ్బందీగా చేశామని, వ్యక్తులు స్వయంగా తమ వివరాలను ప్రకటించారని వివరించారు. కులగణన డేటా 100 శాతం డిజిటలైజేషన్ చేశామని, భవిష్యత్తులో ఎవరూ ఛాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటా భద్రపరిచామని చెప్పారు. దేశంలో తెలంగాణ కులగణన బెస్ట్ మోడల్ అని, దేశానికి తెలంగాణ కులగణన రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ కొనియాడారని అన్నారు. బీసీ రిజర్వేషన్ ఫలాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని, ఇది కాంగ్రెస్ పార్టీ విజయం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 100 ఏళ్ల బీసీల ఆకాంక్షను రాహుల్ గాంధీ, ఖర్గే నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ


(మిగతా 2వ పేజీలో)

# బిసి రిజర్వేషన్లను సవాల్ చేస్తూ ఎవరైనా కోర్టుకు వెళ్తే ఉద్దండులైన న్యాయవాదులను నియమిస్తా



నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం అని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆనాడు దళితులు,వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందని తెలిపారు. కులగణన చేస్తామని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో స్పష్టం చేశారని, రాహుల్ గాంధీ మాట మాకు శిలాశాసనం అని పునరుద్ఘాటించారు. నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత తదని, పీసీసీ అధ్యక్షుడిదని స్పష్టం చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాదిలో పూర్తి పారదర్శకంగా ,పక్కా గా కులగణన పూర్తి చేశామని అన్నారు. ఫిబ్రవరి 4ని సామాజిక న్యాయ దినోత్సవం గా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతో పాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించామని, అందరి అభిప్రాయాలను తీసుకున్నామన్నారు. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తెలంగాణ మోడల్ లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారని, కులగణనకు తాము వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలనిజంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు16 పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026 లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించిందని, తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసిందని అన్నారు.

**చిత్తశుద్ధి లేనిది బీజేపీకే**

బీసీ రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి లేదని కొందరు విమర్శిస్తున్నారని, చిత్తశుద్ధి లేనిది బీజేపీకి అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య దీనిని సాధించాలని కోరారు. మోడీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో నేను రిజర్వేషన్లను సాధించుకు వచ్చేవాడినని, ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు ప్రశ్నించాలన్నారు. బీజేపీ నాయకులు వాళ్ల నిబద్ధతను చూపించాలని, రిజర్వేషన్ల కోసం ఇంకా ఏం చేయాలన్నా తాను సిద్ధమన్నారు. ఏం చేయాలో చెప్పండి..అర్ధరాత్రి కూడా మంత్రి వర్గం సమావేశం ఏర్పాటు చేస్తానని, రిజర్వేషన్ల విషయంలో తనను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదన్నారు.

**నా నిబద్ధతను ప్రశ్నించలేరు**

నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశామన్నారు. యాభై శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని గత కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం చేసిందరన్నారు. ఈ చట్టం చేసినప్పుడు మంత్రులుగా గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ ఉన్నారని, కేసీఆర్ ఇప్పుడు వాళ్లను తమ పైకి ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. ఆ చట్టంలో పేర్కొన్న యాభై శాతంనిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తానేనని, తనకు తోడుగా రక్షణ కవచంలా ఉండి రిజర్వేషన్లను కాపాడుకోవాలని కోరారు. రిజర్వేషన్లపై ఎవరైనా కోర్టుకు వెళ్తే వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్దండులైన న్యాయవాదులను వాదనల కోసం నియమిస్తానని చెప్పారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్ళని, కాగితం పెట్టించిన వాళ్లను సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పైన కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలు అయితేనే నిజమైన విజయం అని, 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన జెండా కావాలని సీఎం అన్నారు.

# ఇంధనం ఆగడంతోనే ప్రమాదం

ఇప్పుడు ప్రాథమిక స్థాయిలో తేలింది. 15 పేజీల నివేదికలో ఈ విషయం స్పష్టం చేశారు. అప్పటి విమాన ప్ర మాదంలో విమానంలోని 242 మంది ప్రయాణికులు, బయట 19మంది సజీవ దహనం చెందారు. ఒకే ఒక్క వ్యక్తి బతికి బయటపడ్డాడు. భారతీయ విమానయాన రంగంలో ఇది అత్యంత పెను విషాదకర ఘటనగా నిలిచింది. విమానంలోని బ్లాక్‌బాక్స్, వాయిస్ రికార్డర్‌లోని సమాచారం ఆధారంగానే దర్యాప్తు సంస్థ కొంత మేరకు ప్రమాద కారణాలను వెలికితీయగల్గింది. ఇక ఇంజిన్లలో ఒక్క సెకండు తే డాతో ఇంధన సరఫరా రాలేదు. దీనితో కాక్‌పిట్‌లో గందరగోళం చెలరేగింది. అప్పటికే విమానం కొద్ది దూరం వెళ్లింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్ పరికరం (సివిఆర్) లో రికార్డయిన మేరకు చూస్తే ఇంధన సమస్య తలెత్తగానే ఒక పైలట్ మరో పైలట్‌తో ఇంధనం ఎందుకు నిలిపివేశావు? అని అడిగాడు. దీనికి మరో పైలట్ తానేమీ చేయలేదన్నాడు. దీని తరువాత కాక్‌పిట్ సంభాషణ ఏదీ లే కుండా పోయింది. అప్పటికే విమాన పతనం జరిగింది. లం డన్‌కు వెళ్లాల్సిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం వెనువెంటనే అదుపుతప్పి పక్కన ఉన్న మెడికల్ కాలేజీ పై కూలింది. కొంత భాగం బిల్డింగ్‌లోకి దూసుకువెళ్లింది.

**ఫ్యూయల్ కంట్రోలు స్విచ్ఛ్‌లు కటాఫ్**

విమానం ఎగిరిన తరువాత దశలో ఇంజన్ల ఇంధన కం ట్రోలు స్విచ్ఛ్‌లు స్విచ్ఛాఫ్ స్థితిలో అంటే మూసివేసి ఉన్న ట్లు వెల్లడైంది. సాధారణంగా ఈ కంట్రోల్ స్విచ్ఛ్‌లతోనే ఇంధన సరఫరా నియంత్రణ జరుగుతుంది. ఇవి ఆన్ చేసి ఉంటేనే ఇంధనం ఇంజిన్లలోకి వెళ్లుతుంది. అయితే ఇవి స్విచ్ఛ్ ఆఫ్ అయి ఉన్నట్లు తేటతెల్లం అయింది. అయితే ఎందకిలా జరిగిందనేది నివేదికలో తెలియచేయలేదు. ఈ స్విచ్ఛాఫ్ విషయం ఇప్పుడు దర్యాప్తు సంస్థ ముందున్న కీలక విషయం అయింది. సాధారణంగా ఇం జిన్ల ఇంధన స్విచ్ఛాఫ్‌ల పనితీరును రన్ లేదా కటాఫ్ సూచిక ద్వారా తెలుసుకుంటారు. ఇంధన సరఫరా లేకపోవడంతో వెంటనే ర్యాట్ పంప్ ద్వారా హైడ్రాలిక్ పవర్ పంపించేందుకు యత్నించినట్లు గుర్తించారు. అయితే అప్పటికే రెండు ఇంజిన్లు దాదాపుగా కనీస నిశ్చల స్థా యిలో మొరాయించుకుని ఉన్నాయి. పది సెకండ్ల తరువాత ఇంజిన్ 1లోని కటాఫ్ స్విచ్ఛ్ రన్ స్థాయికి చేరింది. కొద్ది సెకండ్ల తరువాత రెండో ఇంజిన్ గాడిలోకి రాలేకపోయింది. ఈ ఇంజిన్ సకాలంలో ఇంధనం అందుకోలేకపోయింది. ఈ లోగానే విమానం కుప్పకూలిందని ప్రాథమిక దర్యాప్తు క్రమంలో తేల్చారు. పైలట్లు అత్యయిక స్థితిని తెలిపే మేడే మేడే సూచిక వెలువరించారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ స్పందించేలోగానే ఒకే ఇంజిన్‌తో సాగిన విమానం కుప్పకూలిందని వెల్లడైంది. విమాన దుర్ఘటన దశలో ప్రధాన పైలట్ విమానం పర్యవేక్షణలో ఉన్నాడు, కాగా కో పైలట్ విమానం నడిపించే సీట్లో ఉన్నట్లు వెల్లడైంది.

**టేకాఫ్.. క్రాష్ మధ్య వ్యవధి కేవలం 30 సెకండ్లు**

విమానం రన్‌వే నుంచి బయలుదేరడానికి, కూలిపోవడానికి మధ్య వ్యత్యాసం కేవలం 30సెకండ్లే. పైలట్లదే బాధ్య త అని చెప్పలేమని, వారు శిక్షకు అర్హులని కానీ తాము సిఫార్సు చేయడంలేదని దర్యాప్తు సంస్థ తెలిపింది. అయి తే కాక్‌పిట్‌లో గందరగోళం జరిగి ఉంటుందనే పరోక్ష సంకేతాలు వెలువరించారు. విమానం ఎగిరినదశలో స్పీ డ్ 180నాట్స్ ఐఎఎస్‌గా రికార్డు అయి ఉంది. తరువాత ఇంజిన్ల ఇంధన సరఫరా నిలిచిపోయిందని నివేదికలో తెలిపారు. మొత్తం మీద ఇంజిన్లకు ఇంధన శూన్యత పరిస్థితి వల్లనే విమాన పతనం జరిగినట్లు సంకేతాలు వెలువరించారు. విమానం కూలిన తరువాతి దశలో రెండు ఫ్యూయల్ స్విచ్ఛ్‌లు రన్ స్థితిలో ఉన్నాయని గుర్తించారు. అప్పటికే విమానం కూలి ఉంటుందని వెల్లడైంది. విమాన ప్రధాన పైలట్ సుమిత్ శభర్వాల్ 56 సంవత్సరాలు. ఆయనకు ఎయిరిండియాలో 30 సంవత్సరాల అనుభ వం ఉంది. 15638 ఫ్లైయింగ్ అవర్స్ రికార్డు స్థాపించా రు. ఇక కో పైలట్ క్లైవ్ కుందర్ 32. 3403 గంటల విమాన ఛోదక అనుభవం ఉంది. ఇది ప్రాథమిక దర్యాప్తు అని, పలు దశల దర్యాప్తు తరువాత పూర్తి స్థాయి నివేదిక ఉంటుందని దర్యాప్తు సాధికారిక సంస్థ తెలిపింది. ఎఎఐబి ప్రాథమిక నివేదిక పట్ల ఎయిర్‌లైన్స్ పైలట్ల సం ఘం నిరసన వ్యక్తం చేసింది. పైలట్లదే తప్పు అనే రీతిలో ఈ నివేదిక ఉందని ఇది సమ్మతం కాదని ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (అల్ఫా) తరపున ప్రకటన వెలువడింది. పైలట్ల తప్పిదం ఉందనేది చెప్పకనే చెప్పినట్లుగా ఈ నివేదిక ఉందని విమర్శించారు. ఈ నివేదికను తాము తిరస్కరిస్తామని, వాస్తవికత ప్రాతిపదికన నిజాయితీతో కూడిన దర్యాప్తు అవసరం అని తేల్చిచెప్పా రు. ఇక ఇప్పటి నివేదికను ఎవరో కావాలనే ఎటువంటి అధికారిక సంతకం లేకుండా వెలుగులోకి తీసుకువచ్చారని సంఘం అధ్యక్షులు సామ్ థామస్ విమర్శించారు. ఇది ఎవరు వెలువరించారనే విషయం తెలియచేయలేదు. పైగా దర్యాప్తు అంతా గుట్టు చప్పుడు కాకుండా తమ స్థాయిల్లోనే అధికారులు నిర్వహించిన తంతుగా జరిగింది. పైలట్ల సంఘాల వారికి వివరణ ఇచ్చుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. పైగా ప్రాథమిక దర్యాప్తు క్రమం లో తేలిన విషయాలను తమకు ముందుగా సూచనప్రాయంగా తెలియచేయలేదు. ఇదంతా కూడా తమ మృతులైన పైలట్లదే బాధ్యత అంతా అని తేల్చే రీతిలో సాగిందని తాము అనుమానిస్తున్నట్లు తెలిపారు. తమ విశ్వసనీయత పోవడంతో పాటు దర్యాప్తు సంస్థ పట్ల కూడా అనుమానాలు తలెత్తుతాయని వివరించారు. దర్యాప్తు బృందం లో అనుభవజ్ఞులైన పైలట్లు లేదా నిపుణులు , అర్హులను చేర్చలేదని విమర్శించారు. కొన్ని సందర్భాల్లో కటాఫ్, రన్ స్విచ్ఛ్‌లు యాంత్రిక లోపంతో కూడా ఏర్పడుతాయనే విషయంపై దర్యాప్తులో ప్రస్తావించలేదని సంఘం తెలిపింది.

# ‘కవిత ఏ పార్టీ అన్నది అర్ధం కావడం లేదు’


## పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ ?ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ చరిత్రాత్మక నిర్ణయమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మరోసారి స్పష్టం చేశారు. దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. సామాజిక విప్లవానికి నాంది పలికిన ఈ సందర్భంలో తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండటం జీవితంలో తాను చేసుకున్న అదృష్టమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల పట్ల తమకు కితాబు ఇవ్వకపోయినా పరవాలేదు కానీ కనీసం హర్షించే స్థితిలో లేకపోవడం దౌర్భగ్యమని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిన అన్ని బిల్లులకు బీఆర్ఎస్ వారి హయాంలో మద్దతు ప్రకటించిందన్నారు. బీసీల పట్ల బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని విమర్శించారు మహేష్ కుమార్ గౌడ్. ఆనాడు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకే కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఏ పార్టీలో ఉందనే విషయం అర్థం కావడం లేదని సెటైర్లు వేశారు మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్‌లో దెయ్యాలు ఉన్నాయా? లేదా?, దెయ్యాల పీడ వదిలిందా?, కవిత ఎందుకు స్పందించడం లేదు? అని టీపీసీసీ ప్రెసిడెంట్ ప్రశ్నించారు. కవిత బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు రాజీనామా చేయడం లేదని నిలదీశారు. బీసీ రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

# హైదరాబాద్‌లో కల్లు కాంపౌండ్లపై ఆకస్మిక దాడులు

హైదరాబాద్: నగరంలో కల్లు కాంపౌండ్లపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మూడు బృందాలుగా ఏర్పడి వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా నడిపిస్తున్న కల్లు దుకాణాలపై ఎక్సైజ్ పోలీసులు నాజర్ పెట్టారు. కల్తీ కల్లు ఘటనలపై తెలంగాణ ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. శేరిలింగంపల్లి సిద్ధిక్ నగర్‌లో కల్లు కాంపౌండ్‌పై దాడులు చేసిన ఎక్సైజ్ పోలీసులు.. అనుమతి లేకుండా కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కల్లు కాంపౌండ్ సీజ్ చేయడంతో పాటు దుకాణ యజమానిపై కేసు నమోదు చేశారు. మూసాపేట్, బాలానగర్, కైతలాపూర్ ప్రాంతాల్లో కల్లు కాంపౌండ్లలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించి కల్లు కాంపౌండ్‌లో ఉన్న పలు శాంపిల్స్ సేకరించారు. ముషీరాబాద్‌లో మూడు, కాచిగూడలో రెండు కల్లు డిపోలపై ఎక్సైజ్ తనిఖీలు చేపట్టారు. కల్లు కాంపౌండ్లలో సేకరించిన శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించిన ఎక్సైజ్ అధికారులు.. తనిఖీల సమయంలో కల్లు కాంపౌండ్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. డిపోల నుంచి వచ్చే కల్లును మాత్రమే స్టోరేజ్ చేసి విక్రయించాలన్నారు. కల్లులో ఎలాంటివి కలిపిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ నూతన డైరెక్టర్‌గా సందీప్‌శుక్లా



హైదరాబాద్: నగరంలో కల్లు కాంపౌండ్లపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మూడు బృందాలుగా ఏర్పడి వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. అనుమతి లేకుండా నడిపిస్తున్న కల్లు దుకాణాలపై ఎక్సైజ్ పోలీసులు నాజర్ పెట్టారు. కల్తీ కల్లు ఘటనలపై తెలంగాణ ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. శేరిలింగంపల్లి సిద్ధిక్ నగర్‌లో కల్లు కాంపౌండ్‌పై దాడులు చేసిన ఎక్సైజ్ పోలీసులు.. అనుమతి లేకుండా కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కల్లు కాంపౌండ్ సీజ్ చేయడంతో పాటు దుకాణ యజమానిపై కేసు నమోదు చేశారు. మూసాపేట్, బాలానగర్, కైతలాపూర్ ప్రాంతాల్లో కల్లు కాంపౌండ్లలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించి కల్లు కాంపౌండ్‌లో ఉన్న పలు శాంపిల్స్ సేకరించారు. ముషీరాబాద్‌లో మూడు, కాచిగూడలో రెండు కల్లు డిపోలపై ఎక్సైజ్ తనిఖీలు చేపట్టారు. కల్లు కాంపౌండ్లలో సేకరించిన శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించిన ఎక్సైజ్ అధికారులు.. తనిఖీల సమయంలో కల్లు కాంపౌండ్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. డిపోల నుంచి వచ్చే కల్లును మాత్రమే స్టోరేజ్ చేసి విక్రయించాలన్నారు. కల్లులో ఎలాంటివి కలిపిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అల్ప్రోజలం లాంటివి మత్తు కోసం కలిపితే నేరమన్న పోలీసులు.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఒక్కసారి ఇలాంటివి చేసి పట్టుపడితే పర్మినెంట్‌గా లైసెన్స్ రద్దు చేస్తామని ఎక్సైజ్ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.



# జయస్ డెంటల్ క్లినిక్ ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సిద్ధాల బీరప్ప



మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్7వ డివిజన్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ కాలనీలో జయస్ డెంటల్ క్లినిక్ నూతన ప్రారంభోత్సవం చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ సిద్ధల బీరప్ప హాజరు కాగా, యాదగిరి రెడ్డి , లక్ష్మీ నగర్ కాలనీ సెక్రటరీ నరేష్ రెడ్డి , సురేష్, మోహన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బీరప్ప మాట్లాడుతూ మన కాలనీలో డెంటల్ క్లిక్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఈరోజు డెంటల్ డాక్టర్స్ ఉపయోగం ఎక్కువగా ఉందని, పెరుగుతున్న జనాభా రిత్యా ఈ యొక్క క్లినిక్ ప్రాముఖ్యత ఎక్కువ ఉందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం, డెంటల్ క్లినిక్ బాగా అభివృద్ధి చెందాలని వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నీళ్లు ఇయ్యకపోతే మేమే ‘కటక’వేస్తాం

ప్రశ్నించారు. రంగనాయక సాగర్ కాళేశ్వరం కాదా? మల్లన్న సాగర్ కాళేశ్వరం కాదా? కొండపోచమ్మ సాగర్ కాళేశ్వరం కాదా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలి పోయిందని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు మాట్లాడటం తప్ప సిఎం రేవంత్ రెడ్డికి ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. మైక్ కట్ చేయకుండా ఎంతసేపైనా మాట్లాడుదామని అసెంబ్లీ పెట్టే దమ్ముందా అని ప్రశ్నించారు. కృష్ణా నదిలోకి నీళ్లొచ్చి 36 రోజులైనా ఎందుకు కల్వకుర్తి మోటార్లు స్టార్ట్ చెయ్యలేదని, మోటార్లు ఆన్ చేస్తారా.. తాము చేయాలా అని ప్రశ్నిస్తే కల్వకుర్తికి మోటార్లు ఆన్ చేసారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తే కెసిఆర్‌కి పేరు వస్తుందని ఓర్వలేక, ఆ బాధ తట్టుకోలేక రైతులకు నీళ్లు ఆపారని ఆరోపించారు. ‘కళ్ళ ముందు నీరు పోతున్నా కూడా రైతులకు నీళ్లు ఇస్తలేరని, మీరు ఇస్తారా.. మేమే రైతులతో కలిసి కటక వేయాలా ’ అని అన్నారు. కెసిఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు ఇస్తే రేవంత్ ఓట్లకు ఓట్లకు మధ్య ఇస్తున్నారని అన్నారు. రైతులు కొత్తగా కొనుక్కున్న భూమి రైతుబంధు పడతలేదు అంటున్నారని, రేవంత్ రెడ్డి అందరికీ ఇచ్చామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ట్రాక్టర్లు కొనిచ్చిండని, రేవంత్‌కు అందులో డీజిల్ కొట్టడానికి పైసలు లేవని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఉండంగా కెసిఆర్ కిట్ వస్తుండేదని ఇప్పుడు అది కూడా బంద్ అయిందన్నారు. సర్కారు దవాఖానాలలో మళ్ళీ రాకుండా చేసే పరిస్థితులున్నాయన్నారు. ప్రజలన్నీ గమనిస్తున్నా రని అన్నారు. రేవంత్‌కి మాటలెక్కువున్నాయి తప్ప చేతలు తక్కువ ఉన్నాయని అన్నారు. సిద్దిపేట పిల్లల కోసం తీసుకొచ్చిన వెటర్నరీ, డిగ్రీ కాలేజీని రేవంత్ రెడ్డి కొడంగల్ కి తీసుకుపోయారని అన్నారు. సిద్దిపేటకు అన్నీ బంద్ పెట్టిన కాంగ్రెస్ సర్కారును సిద్దిపేటలోనే బంద్ పెట్టాలన్నారు. మళ్లీ మన సిద్దిపేటకు పూర్వ వైభవం రావాలంటే మళ్ళీ ప్రతిష్ట పెరగాలంటే కెసిఆర్ రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడవెరుగు రాజనర్సు, మారడి రవీందర్ రెడ్డి, పాల సాయిరాం, గుండు భూపేష్, లక్కర్స్ ప్రభాకర్ వర్మ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ‘కాంగ్రెస్ కుట్ర.. బిల్లు పెండింగ్‌లో ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?




ఢిల్లీ: బీసీల విషయంలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్. కాంగ్రెస్ పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..‘బీసీలను తమ ప్రయోజనాల కోసం రాజకీయ అస్త్రాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాడుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి వద్దకు బిల్లు పంపి చేతులు దులుపుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం మంత్రివర్గ తీర్మానం చేయడం బీసీలను వంచించడమే. షెడ్యూల్-9లో పొందుపరిస్తేనే రిజర్వేషన్లకు రక్షణ ఉంటుంది. మీరు పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. అది తేలకముందే ఆర్డినెన్స్ తీసుకురావడంలో మతలబు ఏమిటి?. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో బిల్లు ఉంటే గవర్నర్ ఆమోదిస్తారా?. ఒకవేళ ఆమోదించిన కోర్టులలో నిలబడతాయా?. కాంగ్రెస్ పార్టీ చేసిన కుల సర్వే తప్పులతడకగా ఉంది. కేంద్రం మీద నిందలు వేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తుంది. బుర్ర వెంకటేశం నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్ గణాంకాలు ఎందుకు బయట పెట్టడం లేదు?. ఎంతమంది బీసీలు ఉన్నారనే లెక్క ముఖ్యం కాదు. బీసీ కులాల్లో ఎంతమందికి రాజకీయ ప్రాతినిధ్యం దక్కిందో చెప్పాలి. ఈ వివరాలను దాచిపెట్టడం బీసీలను మోసం చేయడమే అవుతుంది. వికాస్ కిషన్ వర్సెస్ మహారాష్ట్ర కేసులో రిజర్వేషన్లు కల్పించడం రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అయితే దీనికి ట్రిపుల్ టెస్ట్ అవసరమని సుప్రీం వెల్లడించింది. 50% రిజర్వేషన్లకు మించి వద్దని సుప్రీంకోర్టు చెబుతోంది. దాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలి. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ తగ్గించి వారికి అన్యాయం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్లు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.



## మౌలాలి డివిజన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

వార్త మిర్రర్, మౌలాలి: మౌలాలి డివిజన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం మౌలాలి డివిజన్ లోని క్రియేటివ్ నగర్, శ్రీ హనుమాన్, మొగల్ కాలనీలలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని క్రియేటివ్ నగర్,శ్రీ హనుమాన్ కాలనీలలో రోడ్డు పనులు ఎంపీ ఈటల రాజేందర్ చొరవతో ప్రారంభం కావడం వలన కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీ అధ్యక్షుడు లోకనాథం మాట్లాడుతూ గతంలో డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ పరిష్కరించారని తెలిపారు. ఒక మహిళగా ఉండి కూడా అధికారులతో కొట్లాడి నిధులు తీసుకొస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ , ప్రసాద్, రత్న , రాజ్యలక్ష్మి , భాస్కర్, ఇంకా శ్రీ హనుమాన్ కాలనీలో శేఖర్ జి, పవన్ శర్మ, భాస్కర్, మనోజ్ యాదవ్ మల్కాజ్గిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ డివిజన్ ప్రెసిడెంట్ శివ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రాజు, కిరణ్, పవన్, నిఖిల్ పాల్గొన్నారు.



## మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ 10వ వార్డ్ లో నివాసం ఉంటున్నటువంటి కానుగు మధు వాళ్ళ నానమ్మ కానుగు నర్సమ్మ గోకరాం వాస్తవ్యులు అకాల మరణం చెందింది ఈ విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన మసనం లక్మయ్య ఫౌండేషన్ చైర్మెన్ మసనం శ్రీను ఫౌండేషన్ సభ్యులు. మసనం శ్రీను మాట్లాడుతూ మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాము అని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చెప్పడతమాని అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్ కె కదిర్, ఖలీల్, సంతోష్, అశోక్ శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : గ్రామీణ ప్రాంతాల్లో యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానికులకు 95శాతం ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు పోటీ పరీక్షలకు సంసిద్ధం అయ్యేందుకు ఈ గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతా యన్నారు. మండల స్థాయిలో గ్రంథాలయాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, మన గ్రామంలోని గ్రంథాలయాల అభివృద్ధికి మనందరం మరింతగా కృషి చేయాలని తెలిపారు, నిరుద్యోగులకు నైపుణ్యత శిక్షణ ఇచ్చేందుకు స్ఫూర్తి ఫౌండేషన్ సిద్ధంగా ఉందని తెలిపారు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం గ్రంథాలయంలో అవసరమైన మెటీరియల్ సైతం స్ఫూర్తి ఫౌండేషన్ అందిస్తుందని తెలిపారు రాపర్తి సురేష్ గౌడ్



## సిపిఆర్ పై ఆర్.ఎం.పి పీ.ఎం.పీలకు శిక్షణ

కోరుట్ల, వార్త మిర్రర్ ప్రతినిధి, జూలై 12.

సీపీఆర్‌పై అందరికి అవగాహన కల్పించినపుడే ప్రజలను గుండెపోటు నుంచి రక్షణ కల్పించ గలుగుతామని ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనుప్ రావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని రెనె హాస్పిటల్ వారు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్.ఎం.పి పీ.ఎం.పీ.లకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ ఇటీవల గుండెపోటుతో పలువురు మరణించడం బాధాకర మని, దీనిద్వారా ఎవరు మృతి చెందవద్దనే ఉద్దేశంతో ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నపుడే కార్డియాక్ ( గుండెపోటు) మరణాలు చాలా వరకు అదుపులోకి వస్తాయన్నారు. సీపీఆర్ విధానం ద్వారా గుండెకు రక్త ప్రసరణ అందడం ద్వారా, నోటి ద్వారా ఆక్సిజన్ అందించడం వల్ల ప్రాణాలను రక్షించవచ్చన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రథమ చికిత్స నిర్వహించే వారికీ సీపీఆర్ శిక్షణ ఇవ్వడం వలన ప్రజల ప్రాణాలు కాపాడే అవకాశం ఉందన్నారు. ప్రథమ చికిత్స నిర్వహించే ఆర్.ఎం.పి పి.ఎం.పీ.లు తమ పరిధికి మించి చికిత్సలు చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనుప్ రావు , ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ , ఐఎంఏ కార్యధర్శి డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ సమీర్, ఆర్.ఎం.పి పి.ఎం.పి అధ్యక్షులు సందా శ్రీపతి, సిద్ధిఖ్ ఆలీ, గౌరవ అధ్యక్షులు అబ్దుల్లా, కొక్కుల శ్రీనివాస్, సాంబారి అశోక్, రామ్మోహన్, గంగాధర్, అశోక్, నజీబ్ ఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు

### - ఐక్యత పౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి




కల్వకర్తి జూలై 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికెఆర్ ఫంక్షన్ హాల్ లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి ఆయన మాట్లాడుతూసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని గత సంవత్సర కాలంగా వెల్దండ,ఆమనగల్ పట్టణాలతో పాటు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలతో పెద్ద ఎత్తున పేద ప్రజల కంటి సమస్యల పరిష్కారంతో పాటు,కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తు,వందల మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తూ, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేస్తున్నామని ఇప్పటి వరకు మూడు మండలాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలని 20,000 మందికి పైగా సందర్శించగా వారిలో 15,000 మందికి వరకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని,వీటితో పాటు 450 మంది వరకు నిరుపేదలకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశామని,ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాలు నిరుపేదలకు కొత్త చూపునిస్తూ ముందుకు సాగుతున్నాయనిఈ సేవలు ఇలాగే కొనసాగిస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు సాగాలని తెలియజేస్తూ ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్,రఘు, యాదయ్య,శ్రీపతి,శేఖర్ రాఘవేందర్,శ్రీను,నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన పనులకే మళ్లీ శంకుస్థాపనలు సిగ్గుచేటు

### - మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్



కల్వకుర్తి జూలై 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 100 పడకల ఆసుపత్రి కి మళ్లీ శంకుస్థాపన చేయడం సిగ్గుచేటని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.... శనివారం నాడు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదగా 99 సర్వే నెంబర్ లో ఆస్పత్రికి శంకుస్థాపన చేశాను. మళ్లీ అదే స్థలంలో శంకుస్థాపన చేయడమేంటని విరుచుక పడ్డాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీల హామీలు ఇచ్చారు. కానీ నేటికీ అవి అమలు కాలేవని ముందు వాటి పైన దృష్టి సాదించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఏమి అభివృద్ధి జరగలేదని కెసిఆర్ హయాంలో 37 హాస్పిటల్లో ఏర్పాటు చేశామన్నారు. ఇటు ప్రజలను అటు రైతాంగాని మోసం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అని పింఛను 4000, నిరుద్యోగ భృతి, చదువుకునే ప్రతి మహిళకు స్కూటీలు ఎన్నో అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, గ్రామపంచాయతీలో ట్రాక్టర్లు నడవడం లేదు మొత్తం భారం పంచాయతీ కార్యదర్శుల పై పడుతుందని వారు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని గ్రామాలలో మలేరియా, డెంగ్యూ, వ్యాధులు వచ్చి చనిపోవాలా, గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి కార్యదర్శులపై భారాన్ని తగ్గించాలని కోరారు. రైతులపై సోయిలేని కాంగ్రెస్ ప్రభుత్వమని పూర్తి రుణమాఫీ చేయలేదని, రైతు భరోసా స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నందున వేశారని లేకుంటే రైతు భరోసాకి రాం రాం పలికే వారని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బీసీలరా స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

### - బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్



కల్వకుర్తి జూలై 12 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా బీసీ ముఖ్య నాయకుల మరియు కార్యకర్తల సమావేశం అతిథి గృహం కల్వకుర్తి నందు సీనియర్ బీసీ నాయకులు పెద్దయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్ హాజరయ్యారు. బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు. తదనంతరం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ స్థానిక బీసీ నాయకులు వెల్లడించిన పలు బీసీ నాయకత్వ నిర్మాణ సమస్యల పై చర్చించారు. ముఖ్య నాయకులతో కృష్ణా నది పై నిర్మించిన పలు తాగు,సాగు నీటి ప్రాజెక్టులపై , పాలమూరు జిల్లా ప్రజలకు జరుగుతున్న అన్యాయం పై స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేశ్ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అందుబాటులో ఉన్న 12750 గ్రామ పంచాయితీలల్లో సర్పంచ్ , ఉప సర్పంచ్,వార్డ్ మెంబెర్లు 560 మండలాల ఎంపీటీసీ , జెడ్పీటీసి చైర్మన్లు ,వైస్ చైర్మన్లు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు గా అందుబాటులో ఉన్న రెండు లక్షల పదవులకు గాను లక్ష రాజకీయ పదవులను అందుకోవడానికి బీసీ నాయకులంతా సిద్ధం కావాలని దాసు సురేశ్ రాష్ట్ర బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీతో పాటు దాని అమలు బాధ్యతను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పైనే ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రానున్నది బీసీల రాజ్యమే అని స్పష్టపరచారు. ప్రభుత్వం మంత్రివర్గ తీర్మానంతో తెస్తామంటున్న ఆర్డినెన్స్ ద్వారా న్యాయ సమస్యలు ఉత్పన్నమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రధానిని కలవాలన్నారు. అవసరమైన రాజ్యాంగ సవరణ జరిగే వరకు ఢిల్లీని వీడకుండా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉగ్రరూపం దాల్చాలన్నారు. బీసీలు కోరుకుంటున్నది సమాన అవకాశాలతో కూడిన ఆత్మగౌరవమనీ ఈ ప్రయాణంలో ఎవ్వరి అవకాశాలకూ గండి కొట్టే ఉద్దేశం తమకు లేదని తేల్చిచెప్పారు.రాజ్యాంగంలో రాసుకున్న సామాజిక న్యాయసాధన కోసం,సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృషి చేస్తుండటం శుభ సూచకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందం విజయ్ గౌడ్ అభిప్రాయపడ్డారు . ఈ దిశగా బీసీల నాయకత్వ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతూ ఇప్పటికే 30 జిల్లాలలో కమిటీలు పూర్తి చేయడం బీసీల రాజ్యాధికార ఉద్యమంలో నూతన శకానికి నాంధి పలుకుతున్నదన్నారు.. బీసీలను రాష్ట్రంలో దేశంలో బలమైన రాజకీయ శక్తిగా మార్చడమే అంతిమ లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలన్నారు.. నాగర్ కర్నూల్ జిల్లాలో త్వరలో ఏర్పాటు అయ్యే నియోజకవర్గ,పట్టణ, డివిజన్, మండల, కమిటీలను పూర్తి చేయడానికి సంపూర్ణ సహకారాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంగం అధ్యక్షులు ఎముక జంగయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంజి శ్రీనివాస్, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మేకల రాజేందర్, పైల్ల గోపాల్ ,మడదాకు సైదులు యాదవ్, బోడ పాండయ్య, బీసీ సీనియర్ నాయకులు కారే కృష్ణయ్య,పాలాది బాలరాజు,వంగూరి రాజేష్ గౌడ్,బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ కన్వీనర్ రాచర్ల రాములు,రాష్ట్ర యువజన నాయకులు మడత కిషోర్,పొడకంటి సాయి,సట్ల ప్రభాకర్,వంగ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా



ఎల్ బి నగర్, 12 జులై: తెలంగాణ రాష్ట్ర అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర మహాధర్నా నిర్వహించారు. ధర్నాకు తరలి వస్తున్న రాష్ట్రస్థాయిలోని అన్ని విభాగాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంఘీభావం తెలియజేయడానికి వస్తున్న ఉద్యమ నాయకులు అన్ని రకాల రాజకీయ పార్టీల ప్రముఖులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ వెల్నెస్ సెంటర్స్ ఉద్యోగులు మరియు వనస్థలిపురం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి సంబంధించిన ఉద్యోగులు ఈ మహా ధర్నా కార్యక్రమంలో అనివార్య కారణాలవల్ల పాల్గొనలేక పోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నాలో పాల్గొన లేకపోయినా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో వారి సంబంధిత ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తూ శాంతి యుతంగా నిరసన తెలియజేస్తూ మహా ధర్నాకు సంఘీభావం తెలుపుతూ మా ప్రధాన ఏజెండా అయినా అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి ఏజెన్సీలను రద్దు పరిచి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించడం గాని లేదా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పరిచి దాని ద్వారా జీతాలు అందించాలని అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న డాక్టర్లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. మిగతా ఉద్యోగ మిత్రులందరికీ వీలైనంత త్వరగా రెగ్యులరైజ్ చేయడం గాని లేదా కార్పొరేషన్ ద్వారా జీతాలు ఇస్తూ వారికి ఉద్యోగ మరియు ఆరోగ్య భద్రతను కల్పించాలని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. వారి కుటుంబం నుంచి ఒకరికి ఉద్యోగం కల్పించాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ ప్రజా ప్రభుత్వానికి సవినయంగా మనవి చేస్తు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన మా అవుట్సోర్సింగ్ ఉద్యోగ జేఏసీ నాయకులకు పాల్గొన్న ఉద్యమ నాయకులకు అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులకు ప్రజా సంఘాలకు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు డాక్టర్ శాంతి కుమార్ గౌడ్ చెప్పారు. అసోసియేట్ ప్రెసిడెంట్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, తెలంగాణ వెల్నెస్ సెంటర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఈ కార్యక్రమంలో తెలంగాణ వెల్నెస్ సెంటర్ నందు పనిచేస్తున్న డాక్టర్లు డాక్టర్ హీబా మరియు అనిత గార్లు మరియు ఫార్మసిస్టులు జగదీష్, నాగరాజు, వాసవి ప్రసన్న, డీఈవోలు దిలీప్,సంధ్య,సరిత భార్గవి, ఆఫీస్ అసిస్టెంట్స్ నర్సింగ్ నరసింహారెడ్డి, అనిల్,డెంటల్ అసిస్టెంట్ ఫయాజ్ ల్యాబ్ టెక్నీషియన్లు నాగార్జున రెడ్డి, శివయ్య, హౌస్ కీపింగ్ శానిటైజేషన్ సెక్యూరిటీ ఉద్యోగులు ఆనంద్,సుశీల, శ్రీలత, సెక్యూరిటీ సిబ్బంది ప్రభాకర్,వెంకటేశ్వరరావు, వనస్థలిపురం జనరల్ హాస్పిటల్ సిబ్బంది సందీప్, డి ఈ వో లు మంజుల, రాజేశ్వరి, సుజాత కేసిఆర్ కిట్ డీఈఓ సురేష్, పేషంట్ కేర్ ప్రొవైడర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫా సెలూన్ షాపును ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా హెయిర్ సెలూన్ షాపును ప్రారంభోత్సవం కి ముఖ్య అతిధిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై స్థానిక నాయకులతో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫా హెయిర్ సెలూన్ షాపు యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఖాదర్ భాయ్, అయూబ్ భాయ్, శ్రీనివాస్ చౌదరి, ఖలీల్, షబ్బీర్ అలీ, తాడేం మహేందర్, కాశెట్టి అంజి, షేక్ ఇమామ్, సంజు, సత్తార్, మొహ్మద్ వసీమ్, అభి అక్షయ్, కిరణ్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# గోరింటా పండింది

- అరచేతిలో అందాల మెహందీ
- ఆషాడంలో మహిళలు ఆనందంగా జరుపుకునే పండగ
- కల్వకుర్తి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో మహిళల కోలాహలం



కల్వకుర్తి జూలై 12 వార్త మిర్రర్ ప్రతినిధి:– గోరింట పూసింది కొమ్మా లేకుండా.. మురిపాల అరచేతి మొగ్గ తొడిగింది. అన్నాడో సినీ కవి. ఆషాఢ వచ్చిందంటే చాలు గోరింటాకు గుర్తొస్తుంది. ఈ మాసం గడిచే లోపు ఒక్కరోజు గోరింటాకు పెట్టుకోవాలని పెద్దలు చెబుతారు. అతివల అరచేతులకు పెట్టుకొని మురిసిపోతుంటారు శుభకార్యాలు పండగలు ఆషాడ మాసంలో మైదాకు పెట్టింది పేరు. అంతేకాదు.. ఔషధ గుణాలు గోరింటాకులో మెండు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో సంబరంగా చేసుకొనే పండుగ. ఇటీవలే కాలంలో మహిళలు అందరూ ఒకే చోట చేరి మెహందీ పండుగను చేసుకోవడం, కిట్టి పార్టీల్లో కూడా ఆషాఢ మెహందీ పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.కల్వకుర్తి పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో ఆడపడుచులు అందరూ కలిసి గోరింటాకు వేడుకలను ఘనంగా చేసుకున్నారు. అందరూ ఒకచోట చేరి గోరింటాకు తయారు చేసి చేతులకు పెట్టుకుంటూ సందడి చేశారు.



### ఆషాడం ప్రత్యేకత..

ఆషాడంలో ఏదో ఒక రోజు గోరింటాకు పెట్టుకోవాలన్నారు. మనం పూర్వికులు ఆనాటి సంప్రదాయాలు నేటికీ కొనసాగుతున్నాయి. గోళ్లకు రంగునిచ్చే గోరింటాకుకు సఖరంజని అని కూడా పేరుంది. నేటి ఆధునిక కాలంలో గోరింటాకు పేరుతో కోన్లు, పేస్టులు, అని వస్తున్నాయి. అవి రంగును అందాన్ని ఇస్తాయి తప్పా.. ఔషధ గుణాలు0డవు.

### ప్రయోజనాలు

మైదాకు వేళ్ళకు పెట్టుకోవడం వల్ల గోళ్లు తెలుసుబారి పోకుండా కాపాడుతుంది. ఆకులే కాకుండా పూలు,వేర్లు బెరడు, విత్తనాలు కూడా ఔషధ యుక్తులే. వీటితో శరీరంలో ఎలర్జీలను దూరం చేసుకోవచ్చు. బోదకాలు వ్యాధి, ఏనుగు కాలు ( లింపాటిక్ పైలేరియాసిస్) దరి చేరదు. ఆటలమ్మ మచ్చలు పోగొట్టాలంటే గోరింటాకును బాగా నూరి పోస్తే మంచి ఫలితాన్నిస్తుంది. నెలకు ఒకసారి గోరింటాకు ముద్దను తలకు పెట్టుకుంటే జుట్టు బలపడి రాలదు. గోరింటాకు పొడి కాచిన నూనెను వాడడం చిట్కా వైద్యంలో ఒకటి. గోరింటాకు ఒంట్లో వేడిని తగ్గిస్తుంది. ఇది శరీరాన్ని తాకడం వల్ల అందులోని లాసోన్ అనే సహజమైన రసాయనంతో ఎరుపు రంగు ఏర్పడుతుంది.... ఈ కార్యక్రమంలో అలివేలమ్మ, నిర్మలమ్మ,చంద్రకళ, అనురాధ,పి.సరిత, భాగ్యలక్ష్మి,ఉషారాణి, మాధవి,రాధ,రమాదేవి, కళ్యాణి,జ్యోతి, అనుష విజయలక్ష్మి,ఊర్మిళ, జ్యోతి,సల్మా ,శ మంత,రమాదేవి,మాలతి, పల్లవి,కళ్యాణి,భువన, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో నెమలి మృతి

కల్వకుర్తి జూలై 12 వార్త మిర్రర్ ప్రతినిధి:–విద్యుత్ షాక్ తో జాతీయ పక్షి నెమలి మృతి చెందిన ఘటన కల్వకుర్తి మండలం లోని మహబూబ్ నగర్ రోడ్డు స్టార్ హొటల్ పక్కన మైనార్టీ గురుకుల ముందు విద్యుత్ తీగలకు తగలడంతో షాక్ కు గురై కిందపడి చనిపోయింది. అటుగా వెళుతున్న రిపోర్టర్ లు చూసి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సంబంధిత అధికారులు వచ్చి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది.




## 42 శాతం రిజర్వేషన్లతో బీసీ సంఘం సంబరాలు

మందమర్రి జులై 12: వార్త మిర్రర్ ప్రతినిధి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం కేకే కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి సంబరా లు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయడం హర్షణీయమన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం బీసీల విజయం అని ఆయన స్పష్టం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాల ఫలితమే 42 శాతం రిజర్వేషన్లు సాధించడం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహిం చడం బీసీలకు గర్వకారణ మన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్, కోశాధికారి గుడ్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాల రావు, ఏదులాపురం రాజు, శేఖర్, వాయిస్ ప్రెసిడెంట్ దేవులపల్లి ప్రభాకర్, కార్యదర్శి నర్సోజి, పోలు సంపత్ లు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### డాక్టర్ రాజా రమేష్,

### బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జ్

మందమర్రి జులై 12 : వార్త మిర్రర్ ప్రతినిధి చెన్నూర్ నియోజకవర్గం కేంద్రం లోని ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత వారం రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వివేక్ పట్టించు కోకపోవడం దుర్మార్గమని చెన్నూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ ఆరోపించారు. చెన్నూరులో ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్ల సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. గత ఏడు రోజులుగా ట్రాక్టర్ డ్రైవర్ల సమ్మె కొనసాగుతున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యతను మరిచిపోయి వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, చెన్నూరు ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ విషయాన్ని మర్చిపోయి స్థానికులకు కనీసం ఇల్లు కట్టుకోవడానికి ఇసుక లేకుండా చేస్తూ గోదావరి ఇసుకను హైదరా బాద్ కి తరలిస్తూ ఇటు దళారి వ్యవస్థను, అటు కాంగ్రెస్ నాయకులను పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు.రెండు రోజుల్లో ట్రాక్టర్ డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించక పోతే వారితో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇసుక రీచ్ ని, ఇసుక లారీలని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. మంత్రి వివేక్ ట్రాక్టర్ డ్రైవర్స్ సమ్మెను పరిష్కరించాలని, సమ్మె పరిష్కారంలో విఫలం అయితే వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి తన చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని ఆయన



హితవు పలికారు. ఎన్నికల హామీ ప్రకారం యువతకు 45 వేల ఉద్యోగాలను కల్పించి, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ వాలా శ్రీనివాస్ రావు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, రైతు సమన్వయ నాయకులు సమ్మి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రెవెల్లి మహేష్, టిబిజీకేఎస్ నాయకులు సంపత్,మహిళా నాయకులు భారతి, సత్యవతి, శంకరమ్మ, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు నాయబ్, కొప్పుల రవీందర్ లు పాల్గొన్నారు.




## ప్రజలలో సైంటిఫిక్ టెంపర్‌ని పెంచాలి

### జనవిజ్ఞాన వేదిక

### తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.....సమాజంలో ఉన్న అనేక పీడనలు తొలగిపోవాలి అంటే శాస్త్రీయ సమాజాన్ని రూపొందించడం ఒకటే మార్గమని దీనిలో ఉపాధ్యాయులు, వైద్యులు, మేధావులు, న్యాయవాదులు, పాత్రికేయులు, యువజనులు, విద్యార్థులు, శాస్త్ర-సాంకేతిక రంగాల్లో పనిచేసే వారందరూ కూడా పాల్గొని తమ వంతుగా ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంపొందేటట్లు కృషి చేయాలని ఈ రోజున నల్లగొండ జిల్లా కమిటీ సమావేశంలో జె.వి.వి రాష్ట్ర కార్యదర్శి తెలియజేశారు. 2025- 26 సంవత్సరానికి గాను జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు, జనవిజ్ఞాన వేదిక రూపొందించే మాసపత్రిక చెకుముకి చందాదారులను చేయించడం వంటి కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఫెల్ మరియు రాష్ట్ర కమిటీ బాధ్యులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కనుకుంట్ల విద్యాసాగర్, దగ్గుపాటి విమల, జిల్లా కమిటీ బాధ్యులు మధుసూదన్, గౌతమి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం రైతులకు అండగా దుర్గం అశోక్



మందమర్రి జులై 12: వార్త మిర్రర్ ప్రతినిధి : చెన్నూరు మండలంలోని నాగారం గ్రామ రైతులకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ అండగా నిలిచారు. గ్రామం లోని రైతు లందరి పంట భూములు సుమారు 1200 ఎకరాలు గోదావరి ఒడ్డు నుండి గ్రామం వరకు ఉండగా పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణం ప్రభుత్వ అధికారులు చేపట్టక పోవడంతో రైతులు చందాలు వేసుకొని రోడ్డు నిర్మాణం పనులు చేపట్టగా విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆదివారం రైతులకు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులందరి పోలాలకు ఒకే రోడ్డు ఉండగా ప్రస్తుత వర్షాకాలంలో బురద మయం ఆయి నడిచేందుకు వీలు లేకుండా



పోతుందని, కనీసం పొలాల్లో చల్లే మందు బస్తాలను తీసు కెళ్లేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామం నుండి గోదావరి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులు తీరుస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ రెండు సార్లు హామీ ఇచ్చిన ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదని ఆయన మండి పడ్డారు. ఎమ్మెల్యే బూటకం హామీలతో మోసపోయామని గ్రహించిన రైతులు రోడ్డు నిర్మాణం కోసం చందాలు వసూలు చేసి రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్, నాయకులు సాయి, అన్నల మల్లేష్, సత్యం, శీను, ఆలం బాపు, కుడుదల రాజన్న, దుర్గం రాజబాబు, మంత్రి రామయ్య లు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డి అనుచరుల ఆగడాలు మితిమీరుతున్నాయి

### ఔట్సోర్సింగ్ ఉద్యోగి కరుణాకర్, మంత్రి ఇంటిముందు ఆత్మహత్యాయత్నం...

### తీవ్రంగా ఖండించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి....

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...నల్లగొండ మున్సిపాలిటీలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ ఔట్సోర్సింగ్ కార్మికులను తొలగించి వేధింపులకు గురి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి అనుచరులు మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ల ఆగడాలకు పరాకాష్ట ఔట్సోర్సింగ్ ఉద్యోగి కరుణాకర్ ఆత్మహత్య ప్రయత్నం అని మాజీ కౌన్సిలర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు అన్నారు. శనివారం సుందరయ్య భవన్ లో మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి మంత్రి ఇంటి ముందు ఆత్మహత్నం ఘటనపై వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సందర్భంలో చిన్న చిన్న కారణాలు చూపిస్తూ పనుల నుండి ఆపుతూ నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం, పనుల నుండి తొలగించడం, లక్షల రూపాయలు వసూలు చేస్తూ కొత్తవారిని పనిలో పెట్టుకోవడం నలగొండ మున్సిపాలిటీలో నిత్య కృత్యమైందని అన్నారు. కరుణాకరు మాత్రమే కాదు ఇంకా అనేకమంది అక్రమంగా తొలగింపబడి కాంట్రాక్టర్ల చుట్టూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కార్మికులను తొలగించిన సందర్భాలలో మంత్రి అనుచరులను కలిసిన పని లో పెట్టుకోకపోవడం, మునిసిపల్ కార్యాలయంలో కరుణాకర్ భార్య ఔట్సోర్సింగ్ పద్ధతి లో స్వీపర్ గా చేస్తున్న ఆమెకు అతి తక్కువ వేతనం 8 వేలు మాత్రమే ఇస్తున్నారు. ఆమెను కూడా ఈ నెల లో తొలగించారు. కాంట్రాక్టర్ల వేధింపులు, అధికారుల నిర్లక్ష్యం మూలంగా విసుగు చెంది కుటుంబాన్ని పోషించలేని స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు తప్ప వేరే దురుద్దేశం లేదని అన్నారు. సమగ్ర విచారణ జరిపి కరుణాకర్ ను




వేధింపులకు గురిచేసిన కాంట్రాక్టర్ ,అధికారులపై చర్యలు తీసుకోవాలని అక్రమంగా తొలగించిన కార్మికుల అందరిని తిరిగి విధులకు తీసుకొని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని యడల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, పట్టణ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



## మురుకుంట్ల అరవింద్ జన్మదినం వేడుకల్లో

## పాల్గొన్న మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 2 ... మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిలి మర్యాదపూర్వకంగా కలిసి ఆమె సమక్షంలో కేక్ కట్ చేసి ఆశీర్వాదాలు పొందారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అరవింద్‌కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గో గో కార్ డిటైలర్స్
## షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 1 2 ... మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మారుతి నగర్, పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "గో గో కార్ డిటైలర్స్" షోరూమ్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, రామిడి రామిరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన పార్టీ సమీక్ష సమావేశం

వార్తా మిర్రర్ అడ్డగూడూర్ జులై 12

యాదాద్రి భువనగిరి జిల్లాలో భోజన పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా, అడ్డగూడూర్ మండలం, చౌళ్ల రామారం గ్రామానికి చెందిన మందుల నాగరాజ్ ని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జోనల్ కోఆర్డినేటర్ కొంగరి బాలరాజు (పెరియార్) జిల్లా ఇంచార్జ్ గంధమల్ల లింగస్వామి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు కార్యదర్శి గా నియమితులైనందుకు మందుల నాగరాజు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలిపారు.





## చందంపేట మండల
## బీఆర్ఎస్ యువ నాయకులు జన్మదిన వేడుకలు

దేవరకొండ జూలై 12 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో శనివారం నాడు బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ చందంపేట మండల యువ నాయకులు అందుగుల సైదులు మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు తరి గోవర్ధన్ చాట్ల ప్రశాంత్ దర్శనం శివ బొడ్డుపల్లి కృష్ణ మోహన్ కృష్ణ కొమ్ము ఉదయ్ తులసి లక్ష్మణ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి
## దేవాలయంలో కుంకుమ పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిది జులై 12

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం తేదీ: 11.07.2025, ఆషాడ మాసం, కృష్ణ పక్షం, పాడ్యమి పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, జయశ్రీ, శ్రీనిజ, సంధ్య, సుజాత, దేవ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా 23వ సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి

### దేప సుదర్శన్ రెడ్డి మండల కార్యదర్శి



దేవరకొండ జూలై 12 వార్త మిర్రర్ :భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )నల్లగొండ జిల్లా 23వ మహాసభ కామ్రేడ్ మందడి నర్సింహ్మారెడ్డి ప్రాంగణం సాయిరమ్య ఫంక్షన్ హాల్ ముదిగొండ రోడ్డు దేవరకొండలో ఈనెల 15న జరిగే మహాసభను జయప్రదం చేయాలనీ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్ దేవరకొండ లో మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26వ తేదీన భారతదేశంలో ఆవిర్భవించి, ఈ సంవత్సరం 100 సంవత్సరంలో ప్రవేశించి శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటుంది. దేశ స్వాతంత్ర పోరాటంలోనూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో అనేక నిర్బంధాలు, పార్టీ నిషేధాన్ని ఎదుర్కొంది. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారము కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నిర్వహిస్తుంది. ఆనాడు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాలన నుండి దేశానికి విముక్తి కోసం సమరశీల పోరాటాలు నిర్వహించి దేశానికి స్వాతంత్రం సాధించడంలో అగ్రభాగాన నిలిచింది సిపిఐ. స్వాతంత్ర్య అనంతరం భూసంస్కరణ అమలు కోసం దేశవ్యాపితంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించింది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్లకు, జాగీర్దార్లకు, దొరల, భూస్వామ్య దోపిడీ, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం ద్వారా దున్నే వానికే భూమి కావాలని ఉద్యమించి లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంచిన చరిత్ర సిపిఐది. ఈ పోరాటంలో 4500 మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు రక్త తర్పణతో ఆత్మబలిదానమయ్యారని.స్వాతంత్ర్యానంతరం సామ్రాజ్యవాద, పెట్టబడిదారీ, భూస్వామ్యవ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక కర్షకుల ప్రయోజనాల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందని .నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా రాజ్యాంగం కల్పించిన రాష్ట్ర, కేంద్ర సంబంధాలకు నెలవుగావున్న సమాఖ్య వ్యవస్థ విచ్ఛిన్నానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నది. నిత్యవసర సరుకులు ధరలను అదుపు చేయకుండా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం వేస్తున్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడం కోసం బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసింది. నల్లగొండ జిల్లాకు శాశ్వత కరువు నివారణలో భాగంగా చేపట్టిన ఎస్ఎల్బిసి సొరంగ నిర్మాణం, డిండి ఎత్తిపోతల పథకం, బివెల్లంల ఎత్తిపోతలు, పిల్లాయిపల్లి – ధర్మారెడ్డి ఫీడర్ ఛానల్స్, మైనర్ ఇరిగేషన్ పథకాలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు కేటాయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వీటిని ప్రస్తుత ప్రభుత్వం త్వరగా పూర్తి చేయుటకు అధిక నిధులు కేటాయించి పనులు వెంటనే పూర్తి చేయాలి. జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని ఈ మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుందని అయన అన్నారు ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు సభ్యులు పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు, గంగిడి రాంరెడ్డి, కిన్నెర యాదయ్య,పందుల యాదయ్య మండల కౌన్సిల్ సభ్యులు ఎండి మైనొద్దీన్, జూలూరి జ్యోతిబస్,కాటం గోవర్ధన్,గంగలి పుల్లయ్య,కోలుకుల కృష్ణయ్య,సంకెపల్లి మోహన్ రెడ్డి,మద్ది వెంకటయ్య, అలామోని మల్లయ్య,బొడ్డుపల్లి అంజయ్య,కిన్నెర భారీములు,గంగలి పర్వతాలు, ఉడుత జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చావు పుట్టుకల నడుమ జీవితమే మన స్వంతం

**జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆముద లింగారెడ్డి, బి. రాజయ్య**
**కోరుట్లలో ప్రజా వైద్యులు రాపెల్లి రాజగంగారాం సంస్మరణ సభ**

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జూలై 12 : మనిషి పుట్టిన నుండి మరణించే రోజు వరకు తను సమాజానికి చేసిన మంచి పనులు చిరకాలం నిలుస్తాయని చావు పుట్టుకల నడుమ జీవితమే మన స్వంతం జనవిజ్ఞాన వేదిక నాయకులు పాత్రికే యులు ఆముద లింగారెడ్డి,రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యా యులు బొల్లారపు రాజయ్య లు పేర్కొన్నారు.శనివారం జనవిజ్ఞాన వేదిక కోరుట్ల మండల కమిటీ ప్రధాన కార్యదర్శి రాస భూమయ్య, గౌరవ అధ్యక్షులు చెన్న విశ్వనాథం ల ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన జన విజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా ప్రధాన కార్య దర్శి, సాహిత్య ప్రియులు, కవి, రచయిత, ప్రజా వైద్యులు రాపెల్లి రాజగంగారాం సంస్మరణ సభను కోరుట్ల పట్టణంలోని సీ. ప్రభాకర్ స్మారక గ్రంథాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు దివంగత రాపెల్లి రాజ గంగారాం సమకా లికులు సాహితీ మిత్రులు, నిర్వాహకులు రాజ గంగారాం మృతి పట్ల సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వక్తలు మాటా ్లడుతూ రాజ గంగారాం కవిగా, రచయితగా, ప్రజా వైద్యునిగా అటు మూఢ నమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి తన వంతు విశేషమైన కృషి చేసారని అన్నారు. అందరితో ప్రేమగా మాట్లాడే రాజ గంగారాం సౌమ్యునిగా ఉంటూ కల్మషం లేని మనస్తత్వం గలవారని కొనియాడారు.సంస్మరణ సభకు హాజరైన వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు చెన్న విశ్వనాథం, స్వేచ్ఛ సాహిత్య-సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు ప్రజాకవి రాస భూమయ్య, కవి వొటారి చిన్న రాజన్న,రాజ గంగారాం పెద్ద కుమారుడు కార్డియాలజిస్ట్ డాక్టర్ రాపెల్లి శ్రీధర్, జమున, డాక్టర్ రాపెల్లి రమేష్,రాపెల్లి లక్ష్మీనారాయణ,ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్, టీచర్ కవి కట్కోజ్వాల మనోహర చారి, కవి ఆర్మూర్ శ్యాంసుందర్, నేరెళ్ల రామకృష్ణ శాస్త్రి, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, చంద్ర న్యూస్ రిపోర్టర్ సాంబార్ మహేష్, ఐ ఎఫ్ టి యు సి నాయకుడు చింత భూమేశ్వర్, కవి రచయిత చిలుక రాజలింగం, డాక్టర్ సంద శ్రీపతి, ఏ ఐ టి యు సి నాయకుడు అందే వంశీకృష్ణ, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకుడు ఎండి సమీర్, సిపిఐ నాయకురాలు ఎన్నం రాధ పాల్గొన్నారు.



# బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం

**స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా**

**అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయమే**

**బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు**

**ఏం ఒరగ పెట్టారని పాలాభిషేకాలు అంటూ విలేకరుల సమావేశంలోమాజీ ఎమ్మెల్యే**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ జూలై 12 వార్త మిర్రర్ :స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు.ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు.తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా..సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు.తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ...ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టివియన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ వైస్ ఎంపీపీలో చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్ధన్ రావు,నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, ఎర్ర యాదగిరి,సత్యనారాయణ,కడారి సైదులు,గోసుల శివ, కర్నాటి రవి,శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణమైనంపల్లి ప్రవీణ్,శ్రీశైలం, వడ్త్య గణేష్,నార్య నాయక్,తదితరులు ఉన్నారు.

# నువ్వు తుంగతుర్తి నియోజకవర్గంలో
# ఏ తోట్ల కాసిన వంకాయవో చెప్పు కిషోర్‌కుమార్

అడ్వకేట్ యుగంధర్ TPCC నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిడాక్టర్ గాదరి కిషోర్ మాట్లాడుతూ ఎంపీ బట్టలు విప్పడం లేదు కిషోర్ మీ బిఆర్ఎస్ పార్టీ బట్టలు విప్పుతున్నాడు అది జీర్ణించుకోలేని మీరు ఎంపీ గారిపై ఇష్టారీతిన మాట్లాడుతున్నారునీ అమ్మ ఎక్కడ పుట్టింది మీ అయ్యెక్కడ పుట్టాడు నువ్వు ఎక్కడ పుట్టావు తుంగతుర్తి నీకు ఉన్న సంబంధం ఏమిటి 2014 ఎన్నికలకు వచ్చినప్పుడు మైసమ్మకు వదిలిన దున్నపోతులేక్కన ఉంటివి అప్పుడు ప్రజలు నిన్ను చూసి ఎవడు వీడు దొంగకొళ్లు పట్టేటోడు అనుకున్నారుఇవ్వాళ ఏదో సుద్ధపూస ముచ్చట్లు చెప్తున్నావు కిషోర్ మా నేతల గురించిన మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు భవిష్యత్ లో మా నేతల గురించి మాట్లాడాల్సి వస్తె వొళ్ళు జలదరిస్తట్లు చేస్తాం బిడ్డ జాగ్రత్త మాటలు అదుపులో పెట్టుకో ఈ ప్రాంతం నుంచి నిన్ను తరిమేసాము అది గుర్తుపెట్టుకో అన్నారు సీనియర్ అడ్వకేట్ యుగంధర్



# పహల్గామ్, జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న ఒక అందమైన హిల్ స్టేషన్

### ఇది ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామం: వంగూరి లక్ష్మణ్ యాదవ్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : జమ్మూ కాశ్మీర్ లో ఉన్న పహల్గాం ప్రాంతం ఒక అందమైన అద్భుతమైన దృశ్యాలు పర్యాటకులకు పకృతి ప్రేమికులకు స్వర్గధామం అని అన్నారు వంగూరి లక్ష్మణ్ యాదవ్, రామ్ రెడ్డి, మహికర్, కైలాస్, రాజేష్, ధర్మేష్, రవీంద్ర, సందుగణేష్, తదితర మిత్రులు మాట్లాడుతూ ఎందుకంటే ఇక్కడ ఎత్తైన పర్వతాలు, దట్టమైన పైన్ అడవులు, స్వచ్ఛమైన నదులు, పచ్చని లోయలు ఉన్నాయి. పర్యాటకులకు ఇది ఎంతో ఇష్టమైన ప్రదేశం, ఇక్కడ అనేక పర్యాటక ఆకర్షణలు ఉన్నాయి. పహల్గామ్ లోని కొన్ని అందమైన ప్రదేశాలు ప్రతి ఒక్కరూ చూడాలని తెలిపారు.పహల్గామ్ నుండి 12 కి.మీ దూరంలో ఉన్న ఈ లోయ, పచ్చని గడ్డి భూములు, హిమాలయ పర్వతాల దృశ్యాలతో ప్రశాంతంగా ఉంటుంది.పహల్గామ్ నుండి గుర్రపు స్వారీ లేదా జీపులో ఈ లోయకు చేరుకోవచ్చు. ఇక్కడ దట్టమైన పైన్ అడవులు, పచ్చిక బయళ్ళు ఉంటాయి, అందుకే దీనిని "మిని స్విట్జర్లాండ్" అని కూడా ఈ ప్రాంతాన్ని పిలుస్తారని లక్ష్మణ్ యాదవ్ తెలిపారు

# బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు!

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రంలో వార్త మిర్రర్ ప్రతినిధి తో మాట్లాడుతూ బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు.ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు.తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా..సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు.తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ...ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆరోపించారు

# బిసి రిజ్వవేషన్స్ పెంపుతో సంబరాలు

## హర్షం వ్యక్తం చేసిన కోల శ్రీనివాస్, మోర హన్మండ్లు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 12 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో మండల, పట్టణ బిసి తదితర సామజిక వర్గాల నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం మాజీ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ దేశంలో అత్యధిక శాతం ఉన్న రిజర్వేషన్స్ 42 శాతం పెంచి కేంద్రానికి పంపి కేంద్రం స్పందించాలని రిజర్వేషన్స్ రాజ్యాంగం బద్దంగా ఉండాలంటే ఎస్టి లకు 12 శాతం ఎస్సి లకు 10 శాతం బిసి లకు 22 శాతం రిజర్వేషన్స్ మొత్తం యాభై శాతం మించడంతో హోమ్ శాఖ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి బిల్లు ఆమోదించి రాజ్యంగంలో తొమ్మదవ షెడ్యూల్లో చేర్చినట్లు అయితే బిసిలకు రిజర్వేషన్స్ వర్తంచే అవకాశం ఉంది. సుప్రీం కోర్ట్ మూడు నెలల్లోపు ఎన్నికలు జరపాలి అని చెప్పింది. ఇంతలో బీసీ రిజర్వేషన్స్ 42 శాతం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్స్ అమలు పరచాడానికి ఒక ఆర్డినెన్స్ ద్వార చెయ్యాలని చూడగా గతంలో అనేక ఇతర రిజర్వేషన్స్ పెంపు ఆర్డినెన్స్ లు కోర్టులో వీగిపోయో ప్రమాదం ఉన్నందున, క్వావేట్ కూడ వెస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తేలిపారు. రాయికల్ పురపాలక సంఘం గూర్చి రాయికల్ పురపాలక సంఘం 15 కోట్ల నిధులు మంజూరు చేయించి, వాటి పనుల అభివృద్ధి ని కూడ పరిశీస్తున్నారు. గతంలో నూతన పురపాలక సంఘం ఆనాటి ప్రభుత్వం 25 కోట్ల నిధులు మంజూరు చెయ్యగా అనేక అభివృద్ధి పనులు కుల సంఘ భవనాలు నిర్వహిస్తుండగా 6 కోట్ల 32 లక్షల రూపాయలను ప్రభుత్వం ఆపడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే సంజయ్ ఈ ప్రభుత్వం తోని కలసి నడవాలని నిర్ణయించుకున్నాక ఇట్టి ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోగా ఆగిపోయిన ఆరుకోట్ల ముప్పది రెండు లక్షల రూపాయలు వెనక్కు తీసుకురావడంతో ఇప్పుడు జరుగుతున్నా అభివృద్ధి పనులు అన్ని అట్టి నిధులేనని అన్నారు. రిజిష్ట్రేషన్ శాఖ, పురపాలక సంఘం ఇవ్వవలసిన రిజిష్ట్రేషన్స్ శాఖ నిధులు జనరల్ పండ్ ఒకకోటి నలుభైయేడు లక్షల రూపాయలు రాగ దాంతో పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం రావడం పట్ల అయన ఎమ్మెల్యే సేవలను గుర్తు చేస్తున్నారు. అనంతరం మండల బిసి నాయకులు కోల శ్రీనివాస్ మాట్లాడుతు గౌరవ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసారని మహిళలకు ఉచిత బస్సు ,ఉచిత కరెంట్ లతో పాటు తెలంగాణ అనేక సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న అర్హులైన పేదలందరికి రేషన్ కార్డు మంజూరు చేశారని అనేక మంది పేద లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబోతున్న గతంలో ఎ ప్రభుత్వం చెయ్యలేని బిసి లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయుటకు నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞలు తెలియజేశారు. ఈ ప్రాతంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలసి రాయికల్ మండలాన్ని మరింత అభివృద్ధి చెయ్యడం జరుగుతుంది అని ఈ జి ఎస్ ద్వార నాలుగు కోట్ల నిధులు తీసుకవచ్చి గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు తోడ్పడ్డారని దాంతోపాటు మూడు కోట్ల రూపాయల ఎస్సి ఎస్టీ సబ్ ప్లాన్ పనులు తీసుకవచ్చి దళిత ఎస్టీ ల అభివృద్ధికి తోడ్పడమే కాకుండ ఉమ్మడి కరీంనగర్ వ్యాపంగా పల్లె దవాఖాన 16 మంజూరైతే అందులో పదిహేను నియోజకవర్గానికి తెచ్చి ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చారని ఈ మధ్య కాలంలో గ్రామాలలో కుల సంఘాల కోసం ఎడి ఏప్ ద్వార కుల సంఘాలకు ఇవ్వడం జరిగింది. వారికీ మరియు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నే రాజారెడ్డి, పాక్స్ చెర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మ్యాకల కాంతారావు ,బెజ్జంకి మోహన్ పుప్పోజి మహేందర్ బాబు , జక్కుల చంద్రశేఖర్,పళ్ళికొండ గంగాధర్, రవిందర్ రెడ్డి, మల్లేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో అఖండ దీపారాధన

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 12 : చౌటుప్పల్ మల్కాపురం గ్రామం లో శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం లో బోనాల ఉత్సవం సందర్భంగా మొదటి రోజు అఖండ దీపారాధన పుట్ట మన్ను తెచ్చు కార్యక్రమం కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి చేతుల మీదుగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి, చిట్టంపల్లి జంగయ్య, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి, సంగం యాదమ్మ, మల్లేష్, ఫకీరు గణేష్ రెడ్డి, చేపూరి మహేష్, ఈడుదుల లింగస్వామి, పబ్బు కిరణ్ గౌడ్, శివప్రసాద్ శర్మ అర్చకులు, సిబ్బంది ఏ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేదు

### తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్



తుంగతుర్తి వార్త మిర్రర్ ప్రతినిధి : కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రాక తుంగతుర్తి అన్నదాతలు, ప్రజలు అల్లాడుతున్నారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి జిల్లాలు తుంగతుర్తి నియోజకవర్గం లో పారించిన తర్వాతనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. ఖబర్దార్ రేవంత్ రెడ్డి ముందు గోదావరి జలాలు ఇచ్చిన తర్వాతే తుంగతుర్తి లో అడుగు పెట్టు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ మొహం పెట్టుకొని వస్తున్నావ్ రేవంత్ రెడ్డి తుంగతుర్తి చైతన్యవంతమైన గడ్డ, నీకు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 14న తుంగతుర్తిలో పర్యటన చేస్తున్నారని అసలు తుంగతుర్తిలో అడుగుపెట్టే అర్హత రేవంత్ రెడ్డికి లేదని, ఎన్నికల ప్రచారంలో తుంగతుర్తి వచ్చి ఫేక్ బాండ్లు, ఫేక్ హామీలు ఇచ్చి అందర్నీ పచ్చి మోసం చేశాడని, ముందు వాటికి సమాధానం చెప్పాలని నిలదీశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ కు ఏమాత్రం సోయలేదని దళిత ద్రోహి అని, దళిత బంధు నిధులు లబ్ధిదారులకు ఇవ్వకుండా అడ్డుపడుతున్నాడని తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే సామెల్ పై మండిపడ్డారు. తుంగతుర్తి లో అడుగడుగునా అవినీతి రౌడీ రాజ్యం నడుస్తుందని, నియోజకవర్గంలో 1200 కోట్లతో అభివృద్ధి చేసిననీ ప్రగల్భాలు పలుకుతుండు దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. మిస్టర్ సామెల్ ఏవి పనులు, ఏవి జీవోలు,ఏవి ఫండ్స్ దమ్ముంటే వాటినీ బహిరంగంగా ప్రజలకు చూపించాలని సవాలు విసిరాడు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ను పబ్ అని దుర్మార్గంగా మాట్లాడుతున్నాడని, జర్నలిస్టుల మనోభావాలను కించపరుస్తున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొద్దున లేస్తే రైతు సంక్షేమం అంటాడని దమ్ముంటే చర్చిద్దామా వస్తావా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రైతులు ఎక్కడ సంతోషంగా ఉన్నారో తెలుసుకుందామా ఎమ్మెల్యే సామెల్ సొంత ఊరు అడ్డగూడూర్ మండలం ధర్మారం గ్రామం పోదామా అక్కడ ఇంతవరకు రుణ మాఫీ కాలేదు, భరోసా రాలేదు, కల్యాణ లక్ష్మి రావడం లేదు ఏ ఊరికైనా పోదాం పద ఎక్కడ సంక్షేమ పథకాలు ప్రజలు పొందడం లేదని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పొద్దున లేస్తే ఏదో మాట్లాడుతుండు ఆయన ముఖం కూడా ఎవరికి తెలియదని ఎద్దేవా చేశారు. ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే 10 ఓట్లు రావు అతనికి, ఎంపీ సొంత ఊరులో కూడా ఎవ్వరికీ రైతు రుణమాఫీ కాలేదు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత ఊర్లో కూడా రుణమాఫీ కాలేదు వీటన్నిటిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం, దమ్ముంటే రా రేవంత్ రెడ్డి రైతుల గురించి చర్చిద్దాం. కెసిఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్నావు కాలేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో లక్ష 25 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చినం సస్యశ్యామలం చేసినం. ఇప్పటికి కూడా కన్నెపల్లి వంపులు ఆన్ చేస్తే పుష్కలంగా సాగునీళ్ళు ఇవ్వచ్చు కావాలని కక్షతో ఈ దద్దమ్మలు నీళ్లు ఇవ్వడం లేదన్నారు రైతుల ఉసురు తగులుతుంది అని అన్నారు. ఈ అసమర్ధ నాయకులతో తెలంగాణ ఆగం అయింది నోటికి వచ్చిన హామీలను ఇచ్చి అందర్నీ మోసం చేశాడు. తుంగతుర్తి లో నేను ఇచ్చిన నిధులకు, పనులకు కొబ్బరికాయలు కొడుతూ పబ్బం గడుపుతున్నావు అని సామెల్ ను విమర్శించారు. అంతేగాక ఒక్క కొత్త అభివృద్ధి పని కాలేదు పొద్దున్న లేస్తే పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడమే స్థానిక ఎమ్మెల్యే పనిగా పెట్టుకున్నాడని విమర్శించాడు. పోలీసు కేసులతో అందరినీ భయపెట్టి తిరుగుతుండు, సిగ్గుండాలి దళితుడిగా పుట్టి దళిత బంధు నిధులు అడ్డుకుంటున్న ద్రోహి స్థానిక ఎమ్మెల్యే అని ధ్వజమెత్తారు.

## పిపల్ పహాడ్ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

### సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి రోషణ గారి అంజయ్య

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 12 : చౌటుప్పల్, మండలం పీపల్ పహాడ్ గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి రోషణగారి అంజయ్య కోరారు. పీపల్ పహాడ్ గ్రామంలో శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 15 రోజులుగా గ్రామంలో వాటర్ ఫిల్టర్ కు నీటి సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే మంచినీటి సమస్య పరిష్కరించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను సమీకరించి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిల్లి శంకర్, బరిగెల వేణు, పిల్లి మహేష్, బరిగెల లావణ్య, పిల్లి స్టాలిన్, రోషణగారి ప్రమీల, పిల్లి జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.